39

విషయము నెం.151    ఆర్.సి.నెం.1346/79/ఏ1

విషయము:- నగరాభివృద్ధి సంస్థ - విశాఖపట్నం - కొంతమంది ఉద్యోగులకు ఏ.ఇ.ఇ. మరియు డి.ఇ.ఇ. స్థాయిలలో వారి ఉద్యోగ పరిశీలనాకాలము (ప్రొబేషను) క్రమబద్ధీకరణ, ఇంక్రిమెంటు విడుదల చేయుటకు - ఆమోదము గురించి.

oooo

నగరాభివృద్ధి సంస్థ వారి తీర్మానము నెం.18, తే.3-2-79లో 17 అసిస్టెంటు ఇంజనీరులు/ అసిస్టెంటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరులు (ఇదివరలో జూనియరు ఇంజనీర్లు/సూపరు వైజర్లు) పోస్టులు ఏర్పాటుకు తీర్మానించి సదరు పోస్టుల అనుమతి కొరకు ఆర్.సి.నెం.148/79 లో ప్రభుత్వము వారిని కోరడమైనది. ప్రభుత్వము వారి ఉత్తర్వులు రావలసియున్నవి. పైన ఏర్పాటు చేయబడిన ఉద్యోగములలో ఈ క్రింది తెలిపిన నలుగురు ఉద్యోగులను అసిస్టెంటు ఎగ్జిక్యూటివు ఇంజనీరులుగా టైము స్కేలు రూ.480-900 (సవరించిన స్కేలు 750-1300)లో నియమించడమైనది.

| వరుస నెం. | పేరు మరియు హోదా | నియామకపు తేదీ. |
|---|---|---|
| 1. | శ్రీ ఐ. విశ్వనాథరావు, ఏ.ఇ.ఇ. | 23-8-79 |
| 2. | శ్రీ జి.వి.జి.ఎస్.మూర్తి, ఏ.ఇ.ఇ. | 21-8-79 |
| 3. | శ్రీ ఎమ్.ఎస్.ఎస్.ప్రసాదు, ఏ.ఇ.ఇ. | 2-11-79 |
| 4. | శ్రీ జి.శరత్ బాబు, ఏ.ఇ.ఇ. | 2-11-79 |

ప్రభుత్వము వారి జి.ఓ.నెం.215 హెచ్.ఎమ్.ఏ. మరియు యు.డి. శాఖ తేదీ.1-4-77లో ఆమోదింపబడిన ప్రామాణిక నగరాభివృద్ధి సంస్థ రూల్సు 1975 లో రూలు 9(2) ప్రకారము రూ.430/- మరియు పై బడిన వేతన స్కేలులో (సవరించిన వేతన స్కేలు రూ.700/-)ను ఉద్యోగముల నిర్మాణము మరియు నియామకము జరపవలెనన్న, ముందుగా ప్రభుత్వము వారి ఆమోదము పొందవలసి యున్నది. సదరు రూల్సు ఉడాకు జి.ఓ.నం.586, ఎమ్.ఏ.,తే.10-5-79 ద్వారా అనువర్తింపచేయు. పై నలుగురి ఉద్యోగుల నియామకములను ఆ సమయములో ప్రభుత్వము వారికి తెలియపరచి యుండలేదు. సదరు ఉద్యోగుల పరిశీలనాకాలము జూనియరు ఇంజనీరు స్థాయిలో క్రమబద్ధీకరించునపుడు సదరు ఉద్యోగముల ఏర్పాటు మరియు పైన తెలిపిన ఉద్యోగుల నియామకములు ప్రభుత్వము వారి ఆమోదము పొందలేదని కనుకొనడమైనది. ప్రభుత్వము వారికి పై విషయమును ఈ కార్యాలయపు లేఖ 1346/79/ఏ1/ తే.8-10-82 లో తెలియపరచడమైనది. ప్రభుత్వము వారి ఉత్తర్వులు సదరు విషయములో అందవలసి యున్నది.

ఆ విషయము అటులుండగా పై తెలిపిన నలుగురు ఉద్యోగులు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరులుగా వారి పేర్లకు ఎదురుగా తెలిపిన తేదీలలో స్థాయి పెంపుచేయుచూ నియామకములు జరిగినవి.

| వరుస నెం. | పేరు మరియు హోదా | నియామకపు తేదీ. |
|---|---|---|
| 1. | శ్రీ ఐ. విశ్వనాథరావు. | 4-7-85 |
| 2. | శ్రీ డి.వి.జి.ఎస్.మూర్తి. | 4-7-85 |
| 3. | శ్రీ ఎమ్.ఎస్.ఎస్. ప్రసాదు. | 20-1-86 మధ్యాహ్నం. |
| 4. | శ్రీ డి. శరత్ బాబు. | 20-1-86 మధ్యాహ్నం. |

పై ఉద్యోగుల పరిశీలనా కాలము అసిస్టెంటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు స్కేలులోను మరియు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు స్కేలులో క్రమబద్ధీకరణ, వారి ప్రాథమిక నియామకము ప్రభుత్వము వారి అనుమతి పొందని కారణముగా జరిపియుండలేదు.

ప్రభుత్వము వారి జి.ఓ.ఎమ్.ఎస్.నెం.560 ఎమ్.ఎ. తే.29-6-82లో విశాఖ నగరాభివృద్ధి సంస్థ ఉద్యోగుల సర్వీసు రూల్సు ప్రకారము పై తెలిపిన ఉద్యోగులు సదరు ఉద్యోగములను నిర్వర్తించుటకు తగిన అర్హతలు కలిగి యున్నారు.

పై నలుగురు ఉద్యోగులు 1979 సంవత్సరములో అసిస్టెంటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరులుగా నియామకము చేయబడినారు మరియు అవసరమైన శాఖాపరమైన పరీక్షలు పాసయి ఉన్నారు. మరియు 10 సంవత్సరములు పైబడి ఉద్యోగములు చేయుచున్న దృష్ట్యా వారి పరిశీలనాకాలముల క్రమబద్ధీకరణ చేయకపోవుట చాలా కఠినమైన వైఖరిగా భావించడమైనది. అందుచేత వారి పరిశీలనా కాల క్రమబద్ధీకరణ అసిస్టెంటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు స్కేలులోను మరియు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు స్కేలులోను నగరాభివృద్ధి సంస్థ ఆమోదము మరియు ప్రభుత్వము వారి యొక్క ఆమోదము లభించగలవనే భావనతో వారి పరిశీలనాకాలముల క్రమ బద్ధీకరణ చేయడమైనది.

అందుచేత పై నలుగురి ఉద్యోగుల పరిశీలనా కాలములను అసిస్టెంటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు స్కేలులోను, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు స్కేలులోను క్రమబద్ధీకరణ చేయుటలో ఉపాధ్యక్షుల వారి చర్యను ఖరారు చేయుటకు గాను మరియు పై ఉద్యోగములు ఏర్పాటు చేయుటలోను మరియు పై నలుగురి ఉద్యోగుల నియామకములను ఆమోదించుటకుగాను, ప్రభుత్వం వారికి సిఫారసు చేయుటకుగాను, నగరాభివృద్ధి సంస్థ ముందుంచడమైనది.

151. ఆమోదించి ప్రభుత్వం వారి అనుమతి పొందుటకు తీర్మానించడమైనది.